

గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 06 సెప్టెంబర్ 2025 పేజీలు : 12



## అదిలాబాద్ జిల్లాలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

పండుగ సందర్భంగా ప్రత్యేక రక్తదాన శిబిరం విజయ వంతం

వార్త 2లో

# ఆదిలాబాద్‌కు చేరుకున్న రాష్ట్ర హైకోర్టు జడ్జి సృజన

### గణ స్వాగతం పలికిన జిల్లా జడ్జి, కలేక్టర్, ఎస్పీ

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి

ఆదిలాబాద్ పర్యటన లో భా గంగా శుక్రవారం రాత్రి తెలంగా ణ రాష్ట్ర హైకోర్టు జడ్జి సృజన ఆదిలాబాద్ కు చేరుకున్నారు. ఆదిలాబాద్ లో జరిగే అదికారి క కార్యక్రమంలో పాల్గొనేందు కు వచ్చిన హైకోర్టు జడ్జి సృజన కు ఆదిలాబాద్ జిల్లా జడ్జి కె. ప్రభాకర్ రావు పూల బోకె అం దజేసి గణ స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ లు సై తం జడ్జి సృజనకు పూల బోకె అందజేసి స్వాగతం పలికారు.



## అయ్యప్ప ఆలయంలో ఘనంగా ఓనం పండుగ

### పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బెల్లూరి అయ్యప్ప ఆలయం లో ఓనం పండుగ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వ హించారు.ఈ పూజా కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఎంపీ గో డం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్ పి అఖిల్ మహాజన్ లు, ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.



## ప్రవాస కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాలు


### రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్



ప్రవాస కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాలు త్వరలో ప్రకటించనున్నామని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ తెలిపారు.

మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

## నేడే ఆదిలాబాద్‌లో గణేష్ నిమజ్జనం



4 లో..

# గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

## ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

### గిరిజనులకు ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)**

మారుమూల ప్రాంతాల్లో నివ సిస్తున్న గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆదిలాబాద్ పార్ల మెంటు సభ్యులు గోడం నగేష్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆది లాబాద్



జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధా నమంత్రి జన్ మన్ యోజన కింద మంజూరైన లబ్ధిదారుల కు ఇళ్లు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో పార్లమెంట్ సభ్యులు నగేష్ తో పాటు ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంక ర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, డీ సీసీబీ చైర్మన్ భోజారెడ్డీ, గ్రం థాలయ ఛైర్మెన్ మల్లెపూల న ర్సయ్య తదితరులు పాల్గొ న్నారు. జిల్లా పరిషత్ సమావే శ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతిని ధులు, అధికారులు, పలు గ్రా మాల పివిటిజి లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా గిరిజనుల జీవిత స్థాయిని మెరుగుపర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న జన్ మన్ యోజన కింద ఈ ఇళ్ల మంజూరుతో ప లు కుటుంబాలు నివాస సమ స్య నుండి ఉపశమనం పొంద నున్నాయని ఆన్నారు. ఆదిలా బాద్ నియోజకవర్గానికి చెంది న పివిటిజి లబ్ధిదారులకు మొ త్తం 359 ఇళ్ల మంజూరు ఉత్త ర్వులు



జారీ చేశారు. జిల్లా కలె క్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని వారికి మంజూరు చేసిన ఈ ఇళ్లను త్వరగా నిర్మించుకొని సద్వని యోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఫలాలను ప్రజలు స ద్వినియోగపరచుకొని అభివృ ద్ధి చెందాలని అన్నారు.

**ఇంద్రవెల్లి లో.....**

ఇంద్రవెల్లి మండలం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఇం దిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల కార్యక్రమం లో భాగంగా శుక్ర వారం పివిటిజి లబ్ధిదారులకు ఎంపి గేడెం నగేష్, జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లు అందజే శారు. ఈ సందర్భంగా ఇంద్ర వెల్లి , సిరికొండ మండలాలు కలిపి 402 మంది లబ్ధిదారు లకు ఇందిరమ్మ ఇళ్ల మంజూ రు పత్రాలను అందజేశారు . ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మె ల్యే , కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహ కారంతో ఆదిలాబాద్ జిల్లాలో ని వెనుకబడిన గిరిజన పివిటి జి లబ్ధిదారులకు నూటికి నూ రు శాతం శాచురేషన్ మోడ్‌లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చే యడం జరుగుతుందని తెలిపా రు.లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బం దులను ఎదుర్కొనాల్సిన పరి స్థితుల్లో స్వయం సహాయ సం ఘాల ద్వారా బ్యాంకు రుణా లు తీసుకుని ఇళ్ల నిర్మాణ ప నులు చేపట్టాలని, సూచించా రు. ప్రతి మండలానికి ప్రత్యే కంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒ క అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ను నియమించామని, వారు పర్యవేక్షణతో పాటు సాంకేతిక సహాయాన్ని అందిస్తారని తెలి పారు. ఇందుకు సంబంధించి అధికారులకు తగిన ఆదేశాలు ఇప్పటికే జారీ చేశామని తెలి పారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడి, స్థిర నివాసం ఏ ర్పరచుకోవడం జరుగుతుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పా ల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)**




మిలాద్ ఉన్నవి పండుగను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శు క్రవారం ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ప్రార్థన ఆలయాలలో ప్రత్యేక ప్రార్థన లు చేశారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. మిలాద్ ఉన్ నబి సంద ర్భంగా ఆదిలాబాద్ యువజ నులు ఉర్దూ ఘర్ కమ్ షాదీ ఖానా, పుత్లిబౌలి లో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, మైనారిటీల సంక్షేమ అధికారి కలీం హాజర య్యారు. ముందుగా పర్యావర ణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆవరణలో మొక్క నా టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 140 యూనిట్ల రక్తం సేకరించడం జరిగిందనీ, సేక రించిన రక్తం ప్రభుత్వ రక్త బ్యాంక్ (రిమ్స్, ఆదిలాబాద్) కు అందజేయడం జరుగు తుం దనీ, తద్వారా అవసరమైన స మయం లో ప్రాణాలను రక్షిం చవచ్చునని ఆన్నారు. ఈ కా ర్యక్రమాన్ని ఆర్ఫాత్ అహ్మద్ ఖాన్ కన్వీనర్‌గా, ఆమేర్ పటే ల్ కో-కన్వీనర్‌గా నిర్వహించా రు. అలాగే మక్దూమ్ సిద్దిఖీ, అబ్రార్ అహ్మద్, ఇర్షాద్ వారి మొత్తం బృందం నాయక త్వం లో చురుకైన పాత్ర పోషించా రు.

## ప్రవాస కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాలు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్

**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

ప్రవాస కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాలు త్వరలో ప్రకటించనున్నామని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ తెలిపారు. శుక్రవారం బాయ్‌లో మీడియా ప్రతినిధులు , ప్రవాసీయులను ఉద్దేశించి మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ, గల్ఫ్ దేశాలు తెలంగాణ ప్రజలకు ఉపాధి కల్పించే కల్పతరువు లాంటివని, రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న వారిలో అత్యధికులు గల్ఫ్ దేశాలలోనే ఉపాధి పొందుతున్నారని, ప్రభుత్వం ప్రవాసీయుల సంక్షేమానికి కృతనిశ్చయంతో కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. గల్ఫ్ దేశాలలో మరణించిన ప్రవాసీయుల కుటుంబాలకు ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, యువతలో నైపుణ్యాలు పెంచడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు .త్వరలోనే అధికార ప్రతినిధులతో కలిసి గల్ఫ్ దేశాల పర్యటన చేపడతానని మంత్రి తెలిపారు. అంతకుముందు, దుబాయ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ కన్వీనర్ ఎస్.వి. రెడ్డి నేతృత్వంలో పలువురు అభిమానం కలిగినవారు మంత్రిని కలసి, గల్ఫ్ దేశాలలోని తెలంగాణ ప్రవాసీయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ, అసంఘటిత రంగం , గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందని , అలాగే నిర్మాణ రంగ కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు, ఇతర సంక్షేమ పథకాలపై ప్రచారం గల్ఫ్ దేశాలలో కూడా విస్తరించాలని సూచించారు.



# ఎమ్మెల్యే పట్టింపులేనితనం రైతుల పాలిట శాపంగా మారింది.

## ౧-మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు.

లక్షెట్టిపేట,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి ): ఎమ్మెల్యే పట్టింపులేనితనం రైతుల పాలిట శాపంగా మారిందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. పట్టణంలోని ఐబీ విశ్రాంత భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ రూ. 700 కోట్ల అవినీతి వడ్ల కొనుగోలులో జరిగిందని జడ్పీ తీర్మానం చేపించి, సీబీసీఐడీ విచారణ కోరిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెప్పిన మాటలు ఎటూ పోయాయాని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు అవినీతి, రైస్ మిల్లర్లపై కేసులు ఏమయ్యాయో ప్రేమ్ సాగర్ రావు సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే పట్టింపులేనితనం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సరఫరా చేయాల్సింది పోయి ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయడం అన్యాయమన్నారు. కనీస అవగాహన లేకుండా రైతులకు మేలు చేస్తున్నట్లుగా వీడియో కాల్ లో ఎమ్మెల్యే మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. ఇంటింటికి ఎరువులు పంపిస్తానని రైతులను



మభ్య పెట్టడం ప్రేమ్ సాగర్ రావుకే దక్కిందన్నారు. మాజీ సీఎం కెసిఆర్ హయాంలో ఏనాడైనా యూరియా కష్టాలు రైతులకు వచ్చాయా? అని ప్రశ్నించారు. ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్సీగా వున్నప్పుడు ఎప్పుడైనా రైతుల కోసం ఏమైనా మంచి పనులు చేసిన సంఘటనలున్నాయా? అని నిలదీశారు. గూడెం ఎత్తిపోతల పథకంతో ప్రేమ్ సాగర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని, కడెం కెనాల్ డామేజ్ అయితే స్వయంగా అప్పటి ఎమ్మెల్యేగా తాను మరమ్మత్తులు చేపించినట్లు వివరించారు. గూడెం ఎత్తిపోతల పనుల్లో అన్ని జిల్లాల్లో వాడినట్లుగా నాణ్యమైన పైపులనే వినియోగించినట్లు వివరించారు. అంతేకాకుండా వరిధాన్యం కొనుగోలులో అవకతవకలు జరిగాయని జడ్పీ సమావేశంలో తీర్మానం చేపించి, నేటికీ సీబీసీఐడీ విచారణ ఎందుకు జరగకుండా నీరు గారిపోతుందో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెప్పాలని డిమాండ్ చేశారు. వరిధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల్లో అవినీతి అని ప్రజలను పక్క దోవ పట్టించింది ప్రేమ్ సాగర్ రావు కదా? అని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా కనీసం ఏ ఒక్క వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎందుకు ప్రారంభించలేదో చెప్పాలన్నారు.

# బొజ్జ గణపయ్యా.... మమ్మాదుకోవయ్యా.





## భక్తిశ్రద్ధలతో వైభవంగా గణపతి హెూమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 5 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా కేంద్రంలో గల శాస్త్రీ నగర్ లో వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండలి వద్ద వివిధ రకాల అలంకరణ లో దీపోత్సవాన్ని జరిపారు. అలాగే గణపతి హెూమం నిర్వహించారు. ఈ హెూమకార్యక్రమం స్థానిక పండితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన, గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షాబంధనం, వినాయకుడికి అభిషేకం, అష్టోత్తర శతనామార్చన ,మహా హారతి హెూమ కుండంలో అగ్నిప్రతిష్ట చేసి పంచసూక్త హవనం ,లక్ష్మీ గణపతి యాగం చేశారు.అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ ఈ హెూమంద్వార అందరికి సర్వదోషాలు తొలగిపోయి ఆ వినాయక పరిపూర్ణ అనుగ్రహం కలుగుతుందని అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ వినాయకుని అనుగ్రహాన్ని పొందారు.

# జీఎస్టీ స్లాబ్ రేటు తగ్గించడం పేదలకు వరం

### బిజెపి మండల అధ్యక్షుడు సాయన్న

లోకేశ్వరం సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి )



కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో వివిధపన్నుల రూపాలలో చెల్లించే జిఎస్టి స్లాబ్ రేట్లు తగ్గించడం హర్షించదగ్గ విషయమని ఇది పేద ప్రజలకు లాభాన్ని చేకూర్చే ఒక మంచి సదా అవకాశం అని ఆయన అభిప్రాయపడ్డారు 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతం 12 శాతం ఉన్న జీఎస్టీ ఐదు శాతం తగ్గించడం నిర్మల సీతారామన్ గారి కృషి అభినందనీయమని లోకేశ్వరం బిజెపి మండల కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

# గిరిజన గ్రామాల్లో బీటీ రోడ్లకు రూ 13.12 కోట్లు

### ఆదిలాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)



ఆదిలాబాద్ నియోజకవర్గ అ భివృద్ధి కోసం రూ13.12 కోట్లు మంజూరైనట్టు నియోజక వర్గ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు. వీటి ద్వారా గిరి జన గ్రామాలలో బీటీ రోడ్లు ని ర్మాణం చేపట్టనున్నట్టు ఆయ న తెలిపారు. ఆదిలాబాద్ రూ రల్ మండలం శివఘాట్ నుం డి కుంభఝరీ మీదుగా టాక్సీ వరకు 2కోట్ల 38 లక్షలతో 3 కి లో మీటర్ల బీటీ రోడ్డు పనులు చేపట్టనున్నారు. అల్లికోరి ఎక్స్ రోడ్ నుండి అల్లికోరి గ్రామం మీదుగా పొట్టం లొద్ది వరకు 2కోట్ల 87 లక్షలతో 3 కిలో మీ టర్ల బీటీ రోడ్డు, బేల మండలం సాంగ్వి నుండి పాటగూడ వర కు కోటి రూపాయలతో 1 కిలో మీటర్ వరకు బీటీ రోడ్డు ని ర్మాణ పనులు, ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాల ఎక్స్ రోడ్ చిచ్ ధరి ఖానాపూర్ వరకు 75 లక్షలతో 0.20కిలో మీటర్ల బీటీ రోడ్ మిగిలిన ప నులు, చించుఘాట్ నుండి చి న్న పెందూర్ లొద్ది మీదుగా తో షం వరకు 5కోట్ల 10 లక్షలతో 6.70 కిలోమీటర్ల మిగిలిన బీ టీ రోడ్ పనులు,లోహారానం డి హరిజన గూడ, సలాయి గూడ, చిల్లత్ గూడ, శివగూడ మీదుగా తిప్ప ఎక్స్ రోడ్ వర కు 85 లక్షలతో 0.50 కిలో మీ టర్ల బీటీ రోడ్డు మిగిలిన పను లను చేయనున్నారు. అంకోలి ఎక్స్ రోడ్ నుండి దందారి గూ డ స్పాన్ బ్రిడ్జి చెక్ డ్యాం మిగి లిన పనులను 17లక్షలతో చే పట్టనున్నట్లు వివరించారు. ఈ నిధులు మంజూరు చేసిన ప్ర భుత్వానికి కృషి చేసిన కంది శ్రీనివాస రెడ్డి కి మండల ప్రజ లు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా బోనగిరి నరేందర్

### రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతియోగిత రాణిచే అవార్డు ప్రధానం

ఖానాపూర్ సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి ) ప్రభుత్వం ప్రతి ఏడూ గురుపూజోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించడం ఆనవాయితీ కాగా ఈ సంవత్సరం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం శాంతినగర్ కు చెందిన బోనగిరి నరేందర్రావు మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తురాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమం హైదరాబాద్ లో జరుగగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి యోగితా రాణి చేతుల మీదుగా శు క్రవారం అవార్డు తన భార్య సుజాత సైతం ప్రభుత్వ ఉపాధ్యాయునిగా కడం మండల హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుని కావడంతో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణి ఇద్దరినీ అక్కున చేర్చుకొని బోనగిరి నరేందర్ రావు దంపతులకు అవార్డు ప్రశంస పత్రాన్ని ఇచ్చి సంతోషం వ్యక్తం చేశారు ఉపాధ్యాయ వృత్తిలో క్రమశిక్షనె ధ్యేయంగా మండలంలోపనిచేస్తున్న మస్కాపూర్ ప్రభుత్వ హై స్కూల్ జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా పేరుగాంచింది ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందించే ఈ పాఠశాలకు ఆ గ్రామ విడిసి పెద్దల సహకారంతోపాటు ఉపాధ్యాయ బృందం బోధన శ్రమ సహకారంతో నిర్మల్ జిల్లాలోని పలు ప్రాంతాల విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించ దానికి పోటీ పడడం గమనార్హం విద్యతోపాటు క్రీడల్లో పాటలు సంగీతంలో కంప్యూటర్లో స్వచ్ఛంద సేవలోనూ ఇక్కడి విద్యార్థులు పేరుగాంచారు మస్కాపూర్ హై స్కూల్ ప్రధానోపాధ్యానికి అవార్డు రావడం పట్ల గ్రామస్తులు విడిసి సంఘ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు ఖానాపూర్ కు చెందిన నరేందర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు లభించడం పట్ల పట్టణవాసులు శ్రేయోభిలాషులు సన్నిహితులు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేసారు



# సోనాల పశువుల ఆసుపత్రిని పట్టించుకోండి

బోథ్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)

సోనాల మండల కేంద్రం లోని పశువుల ఆసుపత్రి ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీం రావు పాటిల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం వివరాలను తెలుపుతూ పశువుల ఆసుపత్రి పట్టించుకోక అలంకార ప్రాయంగా మాత్రమే మిగిలి ఉంది అని తెలిపారు. అలాగే డాక్టర్, సిబ్బంది , మందుల కొరత ఉండటంతో పాడి రైతులు అవస్థలు పడాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ముఖ్యంగా పశువులకు వింత వ్యాధులు లంపి వ్యాధి లాంటి సోకుతున్నాయని తెలిపారు.నోరు లేని జీవులకు ఏదైనా జరగరాని జరుగుతే పాడి రైతు కన్నీరే తప్ప చేసేదేం లేకుండా పోతుంది అని తెలియజేశారు. అత్యవసర సమయంలో ప్రైవేట్ వైద్యులను సంప్రదించి పశువుల ప్రాణాలను కాపాడుకుంటున్నారని తెలిపారు. రాజకీయ నాయకులు దాదాపు అందరూ జంతు ప్రేమికులే కానీ ఏ రోజు పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదు. నెల క్రితం ఒక ,ఇద్దరు రాజకీయ నాయకులు పశువుల ఆసుపత్రి పై శ్రద్ధ వహించి పై అధికారులకు మాట్లాడితే రెండు మూడు రోజులు డాక్టర్ రావడం జరిగింది. మళ్లీ నేడు పాత పరిస్థితి కొనసాగుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయి సిబ్బందితోపాటు మందుల కొరతను లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని కోరుతున్నారు..



# ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ను కలిసిన జన్నారం బిజెపి నాయ కులు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ ని శుక్రవారం జన్నారం మండల బిజెపి నా యకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మం డలంలోని రోటి గూడ గ్రామం లో ఉన్న సమస్య బండోర్రె మీ ద హై లెవెల్ వంతెన, మహ మ్మ దాబాద్ నుంచి రోటిగూడ ఊరు చివరి వరకు 4కిలో మీ టర్ల పొడవు బీటీ రోడ్ నిర్మా ణం, లక్ష్మీదేవి టెంపుల్ రోడ్డు, స్కూల్ నుంచి నల్ల పోచమ్మ వరకు రోడ్డు పనులు మం జూ రు చేయాలని విన్నవించారు. దీనికి ఎంపీ నగేష్ సాను కూ లంగా స్పందించారు.ఎంపీ ని కలిసిన వారిలో బీజేపీ మండ ల అధ్యక్షులు మధుసూదన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య, మేడ నర హరి, సేపూరి గోపాల్, ఉప్పు రాజన్న, నీరటి శ్రీనివాస్, శివ నూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# నేడే ఆదిలాబాద్ లో గణేష్ నిమజ్జనం

### ఏర్పాట్లు పూర్తి- అడుగడుగు నా పోలీస్

### గణపతి నిమర్జనోత్సవానికి పటిష్ట పోలీస్ బందోబస్తు

### బందోబస్తులో పాల్గొననున్న 600 మంది పోలీసులు

### 350 సీసీటీవీ, డ్రోన్ కెమెరాల తో నిఘా

### 8 సెక్టర్లు, 8 క్లస్టర్లు, 23 - పికె ట్స్, రూఫ్ టాప్ బందోబస్తు

### ప్రత్యేక హైవే పెట్రోలింగ్

### ఇద్దరు సీఐలు 15 మంది బృం దంతో 2 స్ట్రైకింగ్ ఫోర్స్ లు

### రెండు బృందాలుగా సివిల్ డ్రెస్ లో పోలీసు సిబ్బంది

### ప్రజలకు అందుబాటులో పట్ట ణంలో కంట్రోల్ రూమ్ లు ఏ ర్పాటు

### రెండు నిమజ్జన ప్రదేశాలలో బందోబస్తు ఏర్పాటు

### పోలీసు అధికారులు, క్లస్టర్, సెక్టార్ సిబ్బందితో సమావేశం సూచనలు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యాయి. పది రోజుల పాటు ఘనంగా నవరాత్రి ఉ త్సవాలు



నిర్వహించిన భక్తు లు నేడు గణేష్ విగ్రహాలకు నిమజ్జనం చేయనున్నారు.ఆదిలాబాద్ పట్టణం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనం గా నిర్వహించుకుని నిమర్జన కార్యక్రమానికి సిద్ధమయింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం పూ ర్తి అప్రమత్తతో ఉంటూ పటిష్ట బందోబస్తు చర్యలను చేపట్టిం దని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు. ముఖ్యంగా పట్టణంలో 600 మంది పోలీసు సిబ్బంది తో నిమర్జనోత్సవానికి ఏర్పా ట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్ర త్యేకంగా 350 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు క మాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుంద న్నారు. పట్టణంలో 8 క్లస్టర్లు ఎనిమిది సెక్టార్లుగా విభజించి న సిబ్బందిని అడుగడుగునా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి అసౌక ర్యం కలగకుండా ప్రశాంత వా తావరణంలో గణపతి ఉత్స వాలను పూర్తి చేసుకొని నిమ జ్జన కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని సూచించారు. పట్టణంలో ముఖ్యమైన ప్రదేశా ల లో సమస్యాత్మక ప్రాంతాల లో 23 పికెట్స్ ను ఏర్పాటు చే సి శాశ్వతంగా పోలీసు సిబ్బం దిని ఏర్పాటు చేశారు. ప్రత్యేకం గా సిఐ స్థాయి అధికారిని ఏ ర్పాటు చేసి రెండు స్ట్రైకింగ్ ఫో ర్సులను ఏర్పాటు చేసి 15 మంది పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క దారిలో సెక్టర్ సిబ్బంది పెట్రో లింగ్ నిర్వహిస్తూ అవాంఛ నీయ సంఘటనలు చోటు చే సుకోకుండా పర్యవేక్షిస్తారన్నా రు. ప్రధానమైన రోడ్ల నందు రూఫ్ టాప్ బందోబస్తు ఏర్పా టు చేసి పర్యవేక్షిస్తున్నారు. ప ట్టణంలో



15 మంది కెమెరా సి బ్బందిలను ఏర్పాటు చేసి స మస్యల సృష్టించే వారిని వీడి యోగ్రఫీ ద్వారా గుర్తించడం జ రుగుతుందన్నారు. డ్రోన్ కెమె రాలతో పట్టణంలోని పరిస్థితి ని పర్యవేక్షించడం జరుగుతుం దన్నారు. ప్రత్యేకంగా రెండు బృందాల సిబ్బందిని మఫ్టీ లో ఉంచి ఆకతాయిలు, ప్రజలను రెచ్చగొట్టే వారి పై నిఘా ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా 20 మంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పట్టణంలో వి ధులను నిర్వర్తిస్తుండన్నారు. ప్రజలు తెలియజేసినటువంటి సూచనలు పాటించాలని తెలి పారు. నిమర్జనం ఉత్సవాలలో డీజే లకు అనుమతి లేదని, క నులకు హాని చేసే లేజర్ లైట్ల కు, పేపర్ సెల్ లో యంత్రాలకు అనుమతులు లేవని తెలిపా రు. ఓపిక తో ఉంటూ ప్రజలతో ప్రశాంతంగా వ్యవహరిస్తూ ముందుకు సాగించాలని సూ చించారు. పట్టణంలో 15 మం ది సీఐలు, నలుగురు డిఎస్పీ లో, ఇద్దరు అడిషనల్ ఎస్పీ ల ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపిఎస్ పర్యవేక్షిస్తూ బందో బస్తు కొనసాగించడం జరుగు తుందన్నారు. చివరి గణపతి నిమర్జనం పూర్తి అయ్యేంత వ రకు జిల్లా పోలీసు యంత్రాం గం అప్రమత్తతోనే వ్యవహరి స్తుందని,శాంతిభద్రతలకు ఎ లాంటి విఘాతం కలగకుండా సిబ్బందికి సూచనలు చేయ డం జరిగిందని తెలిపారు. పట్ట ణంలో ప్రజలకు సమాచారం తెలిపేందుకు రెండు కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి స మాచారంఅందించబడుతుందన్నారు. అదేవిధంగా రెండు ని మర్జనం ప్రదేశాలు పెన్ గంగా, చాంద టి వద్ద మహిళా సిబ్బం దితో కలిపి బందోబస్తు ఏర్పా టు చేసి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించమని సూచించా రు. ఈ సంవత్సరం జిల్లా వ్యా ప్తంగా రెండు వేల గణపతి వి గ్రహాలను ప్రదర్శించినట్లు, ఇ ప్పటివరకు దాదాపు జిల్లా వ్యా ప్తంగా పదిహేను వందల గణప తుల నిమర్జనాలు విజయవం తంగా పూర్తి చేసుకుని, నేటి కి 450 గణపతి విగ్రహాల నిమర్జ నం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, స ర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.



# నూతన చేతి పంపు ఏర్పాటు



**నిర్మల్ టౌన్ సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి**

నిర్మల్ పట్టణంలోని బంగల్ పెట్ శివారులో గల నాగనైపేట్ డబుల్ బెడ్రూమ్లలో శుక్రవారం రోజు చేతి పంపును ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డి ఈ హరి భవన్ ల ఆధ్వర్యంలో నాగ నాయిపేట్ డబల్ బెడ్రూంలో రెండు చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగింది అని కాలనీవాసులు తెలిపారు. దాదాపు ఇక్కడ మొత్తం 40 డబుల్ బెడ్రూంలు ఉండగా, 400 కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయి. ప్రతి బోర్ బావి దగ్గర చేతి పంపును బిగించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మున్సిపల్ నుండి వచ్చే మంచినీరు ఎప్పుడైనా రానప్పుడు ఈ చేతి పంపులు బాగా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కాలనీవాసులు చేతి పంపు నుండి వచ్చిన నీటిని వినియోగించుకుంటున్నారు. చేతి పంపు ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.


# మతసామరాస్యాన్ని చాటుకున్న దంపతులు

**బోథ్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని సైనిక్ గణేష్ మండలి వద్ద మాజీ ఎంపిటిసి షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్ దంపతులు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల ప్రజల మధ్య ఐక్యత పెంపొందుతుందని తెలిపారు. అలాగే కుల మతాలకతీతంగా పండుగలను కలిసిమెలిసి జరుపుకోవడం ఏక్తా




భావాన్ని కలగజేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బక్రీద్ దసరా రంజాన్ మొహరం గణేష్ ఉత్సవాలను ఈ ప్రాంతంలో అందరూ కలిసి ఎటువంటి భేదాలు లేకుండా అన్నదమ్ముల వలె నిర్వహించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమము లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొల్ల రాజు యాదవ్, ఆత్మా డైరెక్టర్ షేక్ ఆబుద్, మెరుగు నర్సింహ దాస్ మహమ్మద్ యూసుఫ్ సదాశివప్ప సంతోష్ తదితరులుపాల్గొన్నారు.



# కైలాష్ టెక్డి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



బోథ్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దుల్లో గల ప్రసిద్ధి గాంచిన శ్రీ నర్మదేశ్వర ఆలయాన్ని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం లింబా మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు వీరి వెంట మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఎలుక రాజు, రాథోడ్ సజన్, రూప్ చంద్, బాబు సింగ్, రాం, ప్రవీణ్ దేవేందర్ రెడ్డి, సకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు డిజె లు సీజ్

## ఇచ్చోడ సిఐ బండారి రాజు

## నిబంధనలకు విరుద్ధంగా అధి క శబ్దం వచ్చేలా డీజే ల ఏర్పా టు

## నేరడిగొండ మండలం, వడూర్ గ్రామంలోని ఘటన

## సుప్రీంకోర్టు నిబంధనల ప్రకార మే సౌండ్ సిస్టం ఏర్పాటు చే యాలి

## డీజే యజమానులు, ఆపరేట ర్లపై 4 కేసులు నమోదు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)




సుప్రీంకోర్టు నియమ నిబంధన లకు లోబడి సౌండ్ బాక్స్ ల ను ఏర్పాటు చేయాలని, అతి క్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఇచ్చోడ సి ఐ బండారి రాజు తెలిపారు. గురువారం నేరడిగొండ మండ లం వడూరు గ్రామం లో గణప తి మండపాల వద్ద నిబంధన లకు అధిక్రమించి ఏర్పాటు చే సిన నాలుగు డీజే లను స్వాధీ నం చేసుకొని డీజే యజమాను లపై, ఆపరేటర్ల పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేసినట్లు తెలిపారు. ప్రజల కు ఇబ్బందులు కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజే లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపా ల వద్ద ఎలాంటి డీజేలకు అను మతి లేదని, అతిక్రమించిన వారి పై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎ స్సై ఇమ్రాన్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్ర కు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు.

నిర్మల్ టౌన్ సెప్టెంబర్ 5,ప్రజాజ్యోతి

లినిమజ్జన శోభాయాత్రలో శాంతి భద్రతలకే ప్రాధాన్యం ఉంటుందని జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దీంట్లో భాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ నిమజ్జన ఏర్పాట్లను ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్) లతో కలిసి పర్యవేక్షించారు.అలాగే నిమజ్జన ఘాట్ల వద్ద ఉన్న స్విమ్మర్లతో, క్రేన్ ఆపరేటర్లతో మాట్లాడారు. ఒక విగ్రహానికి పూజలు చేసి నిమజ్జనాన్ని స్వయంగా పరిశీలించారు.పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద,నిమజ్జన ఘాట్ల వద్ద 180 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం జరిగింది.ప్రతి కదలికపై డేగ కన్ను వేసి పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. మొత్తం 508 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయగా, ఇందులో జిల్లా ఎస్పీ తో పాటు, ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీ లు,11 మంది ఇన్స్పెక్టర్లు,31 మంది ఎస్ఐ లు,106 మంది ఏ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్,323 మంది కానిస్టేబుల్స్,31 మంది మహిళా పోలీసులు ఉన్నారు.రూట్‌మ్యాప్ ప్రకారం ప్రతి మలుపు వద్ద అదనపు సిబ్బందిని నియమించార



ు.శోభాయాత్ర మార్గంలో ధార్మిక స్థలాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. డీజే సౌండ్ వ్యవహారంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు నియమ నిబంధనల ప్రకారమే వినియోగించుకోవాలని హెచ్చరించారు. ఆదేశాలు ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిమజ్జన శోభాయాత్రలో ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రజలు పోలీసులు ఇచ్చిన సూచనలను పాటించి, శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలియజేశారు.

## ఒకే మండపానికి చెందిన రెం డు గ్రూపుల గొడవను ఆపిన క్లస్టర్ అధికారి ట్రాఫిక్ సీఐ

శివాజీ చౌక్ వద్ద జరిగిన ఘట న

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)



గణపతి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శివాజీ చౌక్ నుం డి ఠాకూర్ హోటల్ కు వెళ్లే దారి మధ్యలో ఒకే మండపా నికి చెందిన వ్యక్తులు రెండు గ్రూపులుగా విడిపోయి, మ ద్యం మత్తులో గొడవ పడు తుండగా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా గత రాత్రి విధులు నిర్వహిస్తున్న క్లస్టర్ అధికారి ట్రాఫిక్ సిఐ ప్రణయ్ కుమార్, సెక్టర్ అధి కారి నాగనాథ్ అక్కడికి చేరు కొని వారికి సర్ది చెప్పారు. అ యినా వినక పోయేసరికి బ లవంతంగా వారిని చదరగొట్టి పంపించారు. ఈ ఘటనను కొందరు పోలీసులు కొట్టారని అసత్య ప్రచారం చేయడం జ రుగుతుందని, నిరంతరం శాం తి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశ లు విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. కావాలనే దుష్ ప్ర చారం చేసిన వారిపట్ల తగు చ ర్యలు తప్పవని తెలిపారు.

## లంబోదరుడి సేవలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)

గణేష్ నవరాత్రులను పురస్క రించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ లో రైతులు, డ్వాక్రా మహిళల ఆ ధ్వర్యంలో ప్రతిష్టించిన గణనా థుడిని దర్శించుకుని పూజాది కార్యక్రమాల్లో తెలంగాణ కిసా న్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన పోరాడుతూ, రై తుల కష్టసుఖాల్లో పాలుపం చుకుంటున్న రైతుబిడ్డ శ్రీకాంత్ రెడ్డి ని రైతులు, డ్వాక్రా మహిళ ల ఆధ్వర్యంలో ఘనంగా శాలు వాతో సన్మానించారు. అనంత రం జిల్లా కేంద్రంలోని రామ్ నగ ర్, కెఆర్కె కాలనీ, కైలాష్ నగ ర్, దుర్గా నగర్ కాలనీల్లో ప్రతి ష్టించిన పలు గణేష్ మండపా లను దర్శించుకుని గణనాథు డికి పూజలు నిర్వహించారు. అటు తన స్వగ్రామమైన మావ ల లో ప్రతిష్టించిన గణేష్ మం డపాల్లో పూజాది కార్యక్రమా ల్లో పాల్గొని, అనంతరం నిర్వ హించిన సాంస్కృతిక



పోటీల్లో గెలుపొందిన వారికి బహుమ తులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా తీరొక్క వంటకాల తో నిర్వహించిన ప్రసాదం పో టీల్లో గెలుపొందిన వారిని ప్ర త్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా ఉండాలనే సదుద్దేశంతో ప్రా రంభించిన గణేష్ నవరాత్రి ఉ త్సవాలు అటు భక్తిభావంతో పాటు సోదర భావాన్ని పెంపొం దిస్తాయని అన్నారు. సర్వ వి ఘ్నులను హరించే ఆ లంబోద రుడి కరుణా కటాక్షాలు ప్రజ లందరిపై ఉండి, సుఖ సంతో షా లతో, పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో సంతో షంగా ఉండాలని కోరుతున్న ట్లు తెలిపారు. వినాయక నిమ జ్జనాలు చేసేవేళ ప్రతీ ఒక్కరు భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఊరేగింపు వేడుక లు జరుపుకోవాలని ఆకాంక్షిం చారు.

## లంబాడ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తున్న ఎంపీ బలరాం నాయక్ మాజీ ఎమ్మెల్యే రేఖతో పలువురు గిరిజన నాయకులు

ఖానాపూర్ సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి) ఇటీవల బంజారా (లంబాడ )ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలనే అంశంపై కోర్టు పరిధిలోనిసమస్య పరిష్కారానికి ప్రభుత్వం తరపున లంబాడాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బంజారాగిరిజన (లంబాడ) నాయకులు శుక్రవారం కలిశారు ఇందులోబలరాం నాయక్ఎంపీ డాక్టర్ రామచంద్రనాయక్ డాక్టర్ బెల్లమయ్యా నాయక్ తేజావత్ చైర్మన్ ట్రై కార్ మురళి నాయక్ బాలు నాయక్ రాందాస్ నాయక్ రవీంద్ర నాయక్ మాజీ ఎంపీ రాములు నాయక్ మాజీ ఎమ్మెల్సీ అజ్మీర రేఖ నాయక్ ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు గత దశాబ్దాలుగా ఎస్టీలుగా కొనసాగుతున్న లంబాడాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తరపున వ్యవహరించాలని ముఖ్యమంత్రి కోరారు



# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

## శ్రీశ్రీశ్రీ శ్యామ సుందరగిరి స్వామీజీ





**లోకేశ్వరం సెప్టెంబర్ 5( ప్రజా జాతి)**

ఆధ్యాత్మిక భావానికి అలవాటు పడితే దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ దత్తమటం అష్ట బెంద్రీ స్వామీజీ శ్యామసుందరగిరి స్వామిజి అన్నారు లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో మోక్ష కర్ర వినాయకుని సన్నిధిలో శుక్రవారం రాత్రి మోక్ష గణపయ్య కు ప్రత్యేక పూజలు చేసి భవ్య కీర్తన మహొూత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ జన్మ మళ్ళీ మళ్ళీ రాదు అని ప్రతి మనిషి జీవించినంత కాలం నిస్వార్ధ భావంతో జీవించి జన్మను భగవంతునికి సాకరితం చేసుకోవాలని ఆధ్యాత్మికానికి అలవాటు పడాలని ఆయన అన్నారు మీ ఊరిలో ఒకే ఒక వినాయకుడిని ప్రతిష్టించడం అభినందించదగ్గ విషయమని ఆయన కొనియాడారు భవ్య కీర్తన మహొూత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన మిత్ర బృందం దేవేందర్ సంపత్ సాయినాథ్ నాగేష్ సంజీవ్ రాము సనుగుల సంపత్ మహేష్ పాల్జా ముత్యం బృందానికి ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో స్వామీజీ వెంట వచ్చిన భజన మండలి బృందం నిజం దత్తు మహారాజ్ ధర్మన్న మధుసూదన్ యోగే సాయినాథ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**బోథ్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన మార లక్ష్మారెడ్డి ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థులైన 1999-2000 బ్యాచ్ మిత్ర బృందం శుక్రవారం అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే ఎంతోమంది విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత లక్ష్మారెడ్డి ఉపాధ్యాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి మిత్ర బృంద సభ్యులైన పాలెపు గణేష్, శ్రీ రామోజీ రాజు, పురుషోత్తం అల్లూరి గంగారెడ్డి పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తున్న 5 గురు ఆకతాయిల పై కేసులు

**మహిళల సురక్షతే ప్రధాన ల క్ష్యం**

**మహిళలను వేధిస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ 5 గురు**

**గణపతి నవరాత్రి ఉత్సవాల లో మహిళల భద్రత కై షీ టీం స్పెషల్ ఆపరేషన్**

**ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్లో కేసు నమోదు**

**ఆదిలాబాద్ షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ బి సుశీల**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)**

మహిళలను వేధిస్తున్న ఐదు గురు ఆకతాయిలపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబా ద్ షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ పి సుశీల తెలిపారు. మహిళలను వేధిస్తుండగా ఐదుగురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. మహిళలను వేధిస్తుండగా మయూర్,సిద్ధు, కార్తీక్, గణేష్ వినాయక్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేసి నట్లు తెలి పారు. ఆదిలాబాద్ జిల్లాలో మహిళల రక్షణ భద్రత ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ షీ టీం బృందం అప్రమత్తతతో ఉం టూ విధులు నిర్వర్తిస్తుందని షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ బి సుశీల తెలిపారు. ముఖ్యంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో రాత్రి స మయాలలో మహిళల వేధిం పులను నియంత్రించడానికి షీ టీం బృందాలు అందుబాటులో ఉంటూ ప్రజలలో మమేకమై తిరుగుతూ ఉంటారని ఈ సం దర్భంలో గత రాత్రి ఆదిలాబా ద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేష న్ పరిధిలో రాణి సతీజి కాలనీ లో గణపతి నవరాత్రి ఉత్సవా లను తిలకించడానికి వేలాది మంది ప్రజలు రాగా అందులో ఐదుగురు ఆకతాయిలు మహిళలను వేధిస్తూ రెడ్ హ్యాండె డ్ గా సంఘటనా స్థలంలో పట్టుబడ్డారని తెలిపారు. నింది తులు ప్రజలలో కలిసి తిరుగు తూ ఒక స్థలంలో ఉండి మహి ళలపై వేధింపులు, వికృత చేష్ట లు చేస్తూ రెడ్ హ్యాండెడ్ గా ప ట్టుబట్టడం జరిగిందని తెలి పారు. ఇలాంటి వాటిని అడ్డు కోవడం కోసమే ప్రత్యేకంగా షీ టీం బృందం అప్రమత్తతతో ఉంటుందని తెలిపారు. మహి ళలను వేధిస్తున్న ఆకతాయి లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప ట్టణంలో షీ టీం బృందం రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఉంటూ మహిళల భద్రతకై పా టుపడుతుందని తెలిపారు. మహిళలు ఎలాంటి అత్యవస ర సమయంలోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీ టీం నెంబర్ 8712659953 నెంబర్ కి సంప్రదించవచ్చని సూచిం చారు. ఆదిలాబాద్ షీ టీం అ తివల రక్షణకై అహర్నిశలు పా టుపడుతుందని తెలిపారు. ఈ ఈ స్పెషల్ ఆపరేషన్ లో షీ టీం బృంద సభ్యులు హెడ్ కా నిస్టేబుల్ వాణిశ్రీ, సిబ్బంది మహేష్, రోహిణి, లావణ్య తదిత రులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందు కెళ్తుంది

**దసరా-బతుకమ్మ, దీపావళి పండుగలకు పేదలకు మోడీ గిఫ్ట్**

**కాంగ్రెస్ పాలనలో పన్నుల భారం**

**మోడీ పాలనలో పనుల ఉప శమనం**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి)**

నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ ని సులభతరం చేస్తూ, తీసుకు న్న నిర్ణయంపై శుక్రవారం ఆది లా బాద్ పార్లమెంటు సభ్య లు గోడం నగేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయ న స్పందించారు. పేద, మధ్య తరగతి ప్రజల దినసరి అవసర వస్తువులు,గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వ లన పేదల జీవన వ్యయం గణ నీయంగా తగ్గుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో పన్నుల బారం వల న సామాన్య ప్రజలు చాలా ఇ బ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కు మోదీ జీఎస్టీ సంస్కరణలు, ఊరట కలిగించడమే కాకుండా ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోడీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదని ఎంపీ గోడం నగేష్ అభివర్ణించారు. సెప్టెంబర్ 22 నుంచి అమలు లోకి వచ్చే నూతన జీఎస్టీ రిఫా ర్మ్ బతుకమ్మ దసరా పండుగ లకు ప్రధాని నరేంద్ర మోడీ గిఫ్టుగా ఆయన పేర్కొన్నారు. మోడీ నిజాయితీ పాలన వల్లే పేద మధ్యతరగతి ప్రజలకు, రైతులకు, మహిళలకు, విద్యా ర్థులకు లాభం చేకూరుతుంద ని ఆయన స్పష్టం చేశారు. నిర్మ ల్ బిజెపి జిల్లా అధ్యక్షులు రితే ష్ రాథోడ్ మాట్లాడుతూ ఈ జీఎస్టీ సంస్కరణలతో రోజు వారి అవసరాలపై, ఆరోగ్య రంగానికి, భారీ ఊరట లభిం చిందన్నారు.అలాగే రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాలు రూ పొందించారని, ఇప్పుడు జీఎ స్టీ సంస్కరణలతో వ్యవసాయ యంత్రాల కోత,విత్తనాలు, పరి కరాలపై 12 శాతం నుండి, 5 శాతానికి తగ్గిందన్నారు.రైతు ఖర్చులు తగ్గి,ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీ సుకుందన్నారు. పేద, మధ్య త రగతి పిల్లలకు నాణ్యమైన వి ద్య అందించాలనే లక్ష్యంతో వి ద్యార్థులపై భారమయ్యే పన్ను లు తగ్గించి, విద్య ఖర్చులు తగ్గేలా రూపాల్పన చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షు డు కేంద్రే బాలాజీ, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ ఆరెల్లి రా జలింగం, జిల్లా నాయకులు సీడం భీంరావు,అర్కా ఖమ్ము, శివకుమార్ జైస్వాల్,పడవల్ విజయ్ సింగ్,కనక తుకారాం, మండల ప్రధాన కార్యదర్శి కన క హన్మంతు, మాజీ పిఎ సిఎస్ ఛైర్మెన్ దిలీప్ మోరే, మాజి ఎంపీటీసీ సభ్యులు లు కోవ రాజేశ్వర్, మండల నాయకు లు చరక్ సుధీర్ కుమార్, మే శ్రం తుకారాం, మస్కె రాజవర్ధ న్, పెందుర్ గణేష్, ఎచ్ కె అనిల్ కుమార్, గేడం యశ్వం త్ రావు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు రాథోడ్ రాధికా,గిరిజన మోర్చా మండ ల అధ్యక్షుడు మేశ్రం జైరాం, బి జెవైఎం మండల అధ్యక్షుడు ముండే సాయి నందన్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పడవల్ నిద్యాన్ సింగ్,బి. ది నేష్ కుమార్, ఆడే మూన్ సిం గ్, రాథోడ్ సంజు,తదితరులు పాల్గొన్నారు.



# నేడు గణేశ నిమజ్జన శోభా యాత్రకు శోభయానంగా ముసాబైన మంచిర్యాల

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కాషాయపు రంగు వర్ణంగా మారిన మంచిర్యాల జిల్లా కేంద్రం పుర వీధులు

## పలుచోట్ల స్వాగతము పలుకుతూ ఫ్లెక్షి ల ఏర్పాట్లు

**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా కేంద్రం కాషాయపు రంగు వర్ణంగా మారింది . హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నేడు గణేశ నిమజ్జన శోభా యాత్రకు శోభయానంగా మంచిర్యాల పట్టణం ముసాబైంది . హిందూ ఉత్సవ సమితి వారు స్వాగతము పలుకుతూ పెద్దగా పలు చోట్ల ఫ్లెక్షి లను ఏర్పాట్లు చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో అన్ని ముఖ్యవీధులని మంచిర్యాల పట్టణ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున నిమజ్జన శోభా యాత్ర కార్యక్రమం జరుగుతుండడంతో పట్టణంలోని ఐ.బి అంబేద్కర్ చౌరస్తా, ముఖరం చౌరస్తా వద్ద, రైల్వే స్టేషన్ వద్ద గల ముఖ్య కూడళ్ళ వద్ద కాషాయపు జెండాలతో అలంకరించారు. అదేవిధంగా పట్టణ మొత్తం కాషాబి రంగుల గల తోరణాలను కట్టారు. స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దాంతో మంచిర్యాల పట్టణంలో ప్రత్యేక శోభతో, ప్రత్యేక కళ వచ్చింది. ఎన్నడు లేని విధంగా ఈ సారి భారీ ఎత్తున ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది జిల్లా యంత్రాంగం అందర కలిసి నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు . అలాగే నిమజ్జన శోభా యాత్ర మార్గాలలో ఉన్న రోడ్డు పైన గుంటలను విగ్రహ రథాలకు మార్గం కోసం అలాగే పలు చోట్ల ఉన్న స్పీడ్ బ్రేకర్ల వద్ద ఎగుడు దిగుడు లను సిమెంట్,ఇసుకతో కలిపిన మట్టిని పోసి మున్సిపల్ సిబ్బంది చదును చేశారు.





వివిధ పూజ స్టోర్స్ ల వద్ద గిరాకే ...గిరాకి......

ఇదిలా ఉంటే ముఖం చౌరస్తా, మార్కెట్, రైల్వే స్టేషన్ రోడ్ లో గల వివిధ పూజ స్టోర్స్ నా వద్ద కాసేయ జెండాలు పెద్దవి చిన్నవి అలాగే కాషాయ చొక్కాలు, కండువాలు అమ్మకానికి వేలాడదీసి ఉంచారు. పూజ స్టోర్ లన్ని కొనుగోలు చేసే వారితో కళ కళ లాడుతున్నాయి. సైజును బట్టి పెద్ద,చిఇన జెండాలను 20 రూపాయల నుంచి 150 రూపాయలకు అమ్ముతున్నారు. అంతేకాకుండా వివిధ గణేష్ మండపాల నిర్వాకులు వారి మండపాలకు గుర్తుగా ప్రత్యేకంగా " డ్రెస్ కోడ్ " కోసం నిమజ్జనం రోజు ధరించడానికి తెల్ల ప్యాంట్లు, దోవతులు, అలాగే జుబ్బాలు, వివిధ రకాల చొక్కాలకు పెద్ద ఎత్తున ఆర్డర్ ఇచ్చి తయారుచేసి చేయించుకుని తీసుకు వెళుతున్నారు .

# మంచిర్యాల లోని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల లోని అన్ని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రులను ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గోదావరి రోడ్డు, లక్ష్మీ నగర్ రాళ్లవాగు దగ్గర ఉన్న ఆల్ ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ , అదేవిధంగా హైటెక్ సిటీ లోని జూనియర్ కళాశాల, ఐబి చౌరస్తా దగ్గర గల మెయిన్ క్యాంపస్ జూనియర్ కళాశాలలో ఈ గణేశ ఉత్సవాలలో నిర్వహించారు. శుక్రవారం చౌరస్తా వద్ద గల మెయిన్ క్యాంపస్ లోని జూనియర్ కళాశాలలో నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మామిడి తోరణాలు అరటి అరటి ఆకులతో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులలో వినాయకులను కూర్చుండబెట్టి ప్రత్యేకంగా అలంకరించిన బస్సుల్లో గణపతి బప్పా మోరియా అంటూ, ఇతర భక్తి పాటలు పాడుతూ, మేళ తాళాలతో గణపతికి జైజై లు పలుకుతూ ఐబి చౌరస్తా, రాంనగర్, ఓవర్ బ్రిడ్జి ల ద్వారా కాలేజి రోడ్డులోని గోదావరి నది వరకు వెళ్లి అక్కడ నదిలో నిమజ్జనం చేశారు. ఓ బజ్జ గణపయ్య మళ్ళీ రావయ్యా అంటూ ప్రత్యేకంగా మొక్కుకున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతిలో ఉంటుంది , క్రమశిక్షణ గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దటంలో ప్రధానమైన పాత్ర ఉపాధ్యాయులదే

## బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు

**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

దేశ భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతిలో ఉంటుందని, క్రమశిక్షణ గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దటంలో ప్రధానమైన పాత్ర ఉపాధ్యాయులదేనని అని బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు కొనియాడారు .జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ బాల గణేష్ మండలి లో బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు ఆధ్వర్యంలో 15 మంది ఉపాధ్యాయులను ఘనంగా శాలువులతో సత్కరించి , వారిపట్ల గౌరవాన్ని చాటుకున్నారు . ఈ సందర్భంగా బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఎప్పుడు విద్యార్థుల భవిష్యత్తుపైనే దృష్టి పెడతారు కానీ, వారి పట్ల ఏ సందర్భంలోనూ కూడా వారి పట్ల ద్వేషం ఉండదని చెబుతూ, తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరిస్తేనే పిల్లల భవిష్యత్తు, తద్వారా దేశం పురోగతి చెందుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల అతి ప్రేమ చూపించడం వల్ల, ఉపాధ్యాయులు పాఠశాలలో పిల్లలకు క్రమశిక్షణ నేర్పిస్తున్న సందర్భంలో దండించినట్లయితే, తల్లిదండ్రులు ఈ రోజుల్లో ఉపాధ్యాయులపై దాడులు చేస్తున్నారని, పలు రకాల సమస్యలకు గురి చేస్తున్నారన్నారు. కానీ ఇక్కడ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు శ్రమిస్తున్నాడని ఆలోచించకపోవడం బాధాకరమని అన్నారు. పిల్లల హక్కుల పేరుమీద ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడి తేవడంతో పిల్లలు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడ్డ ఉపాధ్యాయులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారని, దీనికి తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అందుకోసం తల్లిదండ్రుల్లో మార్పు రావాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు నిర్మాణం పాఠశాలలోనే జరుగుతుందని దానికి తల్లిదండ్రుల సహకారం అవసరమని పిల్లలని సన్మార్గంలో పెట్టడంలో ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులకు కూడా పెద్ద బాధ్యత ఉంటుందని అన్నారు. అదేవిధంగా గణేష్ మండపంలో మా ఉపాధ్యాయులకు సన్మానం ఉపాధ్యాయ దినోత్సవం రోజు చేయడం వల్ల, గణేష్ మండలలో కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా, సమాజ హితం కోసం పనిచేసే మాలాంటి వారిని గుర్తించి మరింత రెట్టింపు ఉత్సాహంగా పనిచేసే విధంగా మాకు స్ఫూర్తి నిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బాల గణేష్ మండల నిర్వాహకులకు పలు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మున్నా రాజా సిసోడియా, కార్యక్రమ నిర్వహకులు తులా మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు అయిన, మంగళంపల్లి శ్రీనివాస్, ప్రసన్న లక్ష్మి, రమా రామాచారి, సరళ దేవి, వాసంతి, గీత రమేష్, కారం శ్రీనివాస్, సత్యం, శోభమల్లికార్జున్ రావు, శ్రీనివాస్ రెడ్డి, మోహన్, శోభారాణి, రమా రెడ్డి, అన్నపూర్ణ, లావణ్య, రాచకొండ సత్యనారాయణ, వడ్నాల సత్యనారాయణ, అరిగెల కిషన్ రావు, జోత్స్న దామోదర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం, జిఎస్టి కౌన్సిల్, పన్ను స్లాబులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకొని పేద మధ్యతరగతి ప్రజలకు బారీ ఉరటను ఇచ్చారు

## బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం

మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):
నరేంద్ర మోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం మరియు జిఎస్టి కౌన్సిల్, పన్ను స్లాబులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకొని పేద మధ్యతరగతి ప్రజలకు బారీ ఉరటను కలిగించారని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ , బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి లు అన్నారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ శ్లాబులను తగ్గించి దేశ పేద , మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గింవినందుకు మోదీ కి ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ , బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి ల ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . అనంతరం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .



# నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి తరలిన గ్రామ పాలన అధికారులు




## ...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి:**

ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారులు తరలి వెళ్లారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహసిల్దారులు దిలీప్ కుమార్, శ్రీనివాసరావు దేశ్ పాండే లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనాది కారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా,నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 124 మంది గ్రామ పాలనాధికారులు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో పాల్గొంటున్న వారికి ఎలాంటి వైద్య సదుపాయాలైన అందజేయడంలో వైద్యశాఖ ముందుంటుంది

## గణేష్ నిమజ్జన ఘాట్లను పర్యవేక్షించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత



**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

గణేష్ నిమజ్జనం జరుగుతున్న ఘాట్లలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత శుక్రవారం పర్యవేక్షించారు . ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనంలో పాల్గొంటున్న వారికి ఎలాంటి వైద్య సదుపాయాలైన అందజేయడంలో వైద్యశాఖ ముందుంటుందన్నారు . ఇందారం గోదావరి బ్రిడ్జి పైన, చెన్నూరులో ఇంకా జిల్లాలో జరుగుతున్న అన్నిఘాట్లలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొంటున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో భాగంగా వైద్య సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు .అత్యవసర సేవల కోసం 108 అంబులెన్సును అందుబాటులో ఉంచినట్లు వైద్యులు, వైద్య సిబ్బంది ఇరు నాలుగు గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . ఈ సందర్భంగా మంచిర్యాల, ఇందారం ఘాటులో లోని సిబ్బందితో సమీక్ష చేసి తగు సూచనలు ఆదేశాలు ఇచ్చారు . జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు తమ తమ పరిధిలోని గణేష్ నిమజ్జనంలో జరుగు కార్యక్రమంలో పాల్గొనాలని వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని అత్యవసర సేవల కోసం మందులను ఐవీ ఫిలిట్స్ ను, యాంటీ స్నేక్ వీరం లాంటివి అందుబాటులో ఉంచుకోవాలని అత్యవసర పరిస్థితులలో ఉపయోగించే ఇంజక్షన్లను మందులను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్లకు ఆయా డివిజన్లను కేటాయించడం జరిగినదన్నారు . ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్య సిబ్బంది మరియు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు నేడు జిల్లాలోని గోదావరి బ్రిడ్జి ఇందారం దగ్గర, వేమనపల్లి మండలం పరిధిలో, తాండూర్ మండల పరిధిలో, బెల్లంపల్లిలోని తాళ్ల గురజాల, శంశీర్నగర్ పరిధిలో వినాయక నిమజ్జనాలు జరుగుచున్న వాటిని సమీక్ష చేయడం జరిగింది. గోదావరి ఘాట్లో డాక్టర్ రవికుమార్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు వైద్యులు ఆర్ బి ఎస్ కే సిబ్బంది కూడా పాల్గొన్నారు .

# సరోజా వివేకానంద్ కు అంతర్జాతీయ గౌరవం

**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి భార్య సరోజా వివేకానంద కు అంతర్జాతీయ గౌరవం దక్కింది .ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సిబా (ఎస్ఐబిఅ)–దుబాయ్ 2025 %–% సౌత పవర్ లిస్టు 100 కార్యక్రమంలో తెలంగాణకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తెలంగాణ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి భార్య సరోజా వివేకానంద కు చోటు దక్కించుకోవడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణం. వ్యాపార రంగంలో తన ప్రత్యేక ముద్ర వేసిన సరోజా వివేకానంద్ , విసాకా ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను దేశవ్యాప్తంగా విస్తరింపజేయడమే కాకుండా, కొత్త సాంకేతికతలను పరిచయం చేసి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందడుగు వేశారు. అంతేకాకుండా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితో, పేద, వెనుకబడిన వర్గాల (ఎస్సి ,ఎస్టి ,బిసి) విద్యార్థుల కోసం కాకా వెంకటస్వామి అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా ప్రారంభించి కె.జి నుంచి పి.జి వరకు సబ్సిడీతో విద్యా సహాయ కార్యక్రమాన్ని సరోజా వివేకానంద్ ప్రిన్సిపాల్‌గా ముందుండి విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 6 వేల మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు.ఈ గౌరవం ద్వారా సరోజా వివేకానంద కృషి, పట్టుదల, సమాజం పట్ల చూపుతున్న బాధ్యతను అంతర్జాతీయ స్థాయిలో గుర్తించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, “దక్షిణాది నుంచి వెలువడిన ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడం తమ లక్ష్యమని, సరోజా వివేకానంద విజయం ప్రతి తెలంగాణావాడికి గర్వకారణం” అని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలు, అభిమానులు సరోజా వివేకానంద్ కి అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.



# ఆధ్యాత్మిక కేంద్రం గా మంచిర్యాల విలసిల్లాలి ...డీ సీ పీ భాస్కర్

## ...ఘనంగా అంజనీ పుత్ర గణ నాథుని నవరాత్రుల వేడుకలు

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి**




మంచిర్యాల జిల్లా వినాయక చవితి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కేంద్రం గా, శాంతి యుతంగానిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని వంద ఫీట్ల రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాకయ కుని మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీసీపీ నీ అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మిక కేంద్రం గా విలసిల్లి శాంతి,ఐక్యత తో పండుగలోనిర్వహించుకోవాలన్నారు. తెలంగాణ పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గా ప్రతి పండుగ ను వేడుక గా నిర్వహించుకుని మధుర జ్ఞాపకాలుగా మలచుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ వంద ఫీట్ల రోడ్డు వద్ద వినాయకుని ఏర్పాటు చేసిన నాటి నుంచి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, వారి సహకారం, ఆశీర్వాద బలం తో సేవాకార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తు వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విజయవంతంగా దూసుకు వెళ్తున్నామన్నారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను శాలువాతో సత్కరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.3



# వెళ్లా రావయ్యా బొజ్జ గణపయ్యా.



**దండేపల్లి, సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి):**

దండేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామాలలో గణపతి లకు ప్రత్యేకవాహనాలను పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి గణనాథులకు భాజా భజంత్రీల మధ్య భజన కార్యక్రమాలతో గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా యువకులు నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు గ్రామాలలో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులకు చివరిసారిగా ప్రత్యేక పూజలు నిర్వహించి,ద్వారక, గుడెం గోదావరిలో నిమజ్జనం చేశారు. చివరిసారిగా గణనాథులకు వీడ్కోలు పలుకుతూ వెళ్లి రావయ్య బొజ్జ గణపయ్య అంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గణేష్ లకు నిమజ్జనం చేశారు.అక్కడక్కడ గణేష్ మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లక్షెటిపేట సి ఐ రమణ మూర్తి దండేపల్లి ఎస్సై తహసినోద్దీన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# సింగరేణి కార్మికుల పెన్షన్ ప్రదాత యూనియన్ కొమురయ్య




**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

సింగరేణి కార్మికుల పెన్షన్ ప్రదాత యూనియన్ కొమురయ్య అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి శ్రీరాంపూర్ నాయకులు కొనియాడారు .సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ ప్రధాన కార్యదర్శి ,సింగరేణి కార్మికుల పెన్షన్ ప్రదాత మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతి సందర్భంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో ఘనంగా వర్ధంతి సభలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య , బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా లు మాట్లాడుతూ, మనుబోతుల కొమురయ్య 1940 సంవత్సరంలో కొత్తగూడెం సింగరేణి కాలరీస్ కంపెనీ మెయిన్ వర్క్ షాప్ లో ఉద్యోగంలో చేరిన సమయంలో బొగ్గు గని కార్మికుల శ్రమ దోపిడిని చూసి చలించిపోయిన ఆయన ఆనాటి కార్మిక సంఘ నాయకులైన దేవురీ శేషగిరిరావు, మగ్దూ%శీ% మొయినుద్దీన్, రాజ్ బహదూర్ గౌడ్, కే.ఎల్ మహేంద్ర ల సన్నిహితంతో 1942 మే 1 తేదీన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించడంలో వారితో పాటు కొమురయ్య కూడా ప్రముఖులన్నారు. కార్మికుల హక్కులే కాకుండా నిజాం సర్కారుకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడపారన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు దాదాపు 44 సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారనీ తమ ఇంటి పేరుని యూనియన్ కొమురయ్యగా కార్మికుల పిలువబడినారన్నారు.

# బొగ్గు గని కార్మికుల హక్కులకే కాకుండా నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన నేత ఏఐటీయూసీ,కమ్యూనిస్టు నాయకులు మనుబోతుల కొమరయ్య

## ఏ . వేణు మాధవ్,ఉప ప్రధాన కార్యదర్శి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్




**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

కేవలం బొగ్గు గని కార్మికుల హక్కులకే కాకుండా నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన నేత ఏఐటీయూసీ,కమ్యూనిస్టు నాయకులు మనుబోతుల కొమరయ్య అని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఏ . వేణు మాధవ్ అన్నారు . మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిపారు . ఈ సందర్భంగా ఏ . వేణు మాధవ్ మాట్లాడుతూ, ఈ సమాజంలో కొంతమంది నాయకులు కార్మికులకు జీవితాంతం పాటుపడిన వారిలో ప్రథమ స్థానం ఏఐటీయూసీ,కమ్యూనిస్టు నాయకులు మనుబోతుల కొమరయ్యకు దక్కుతుందని ఈయన ఉమ్మడి ఖమ్మం జిల్లా బొగ్గు గనుల నిలయమైన ఇల్లందు పట్టణంలో బొగ్గు గని కార్మిక కుటుంబంలో 12-6-1928న జన్మించాడన్నారు. చిన్నప్పటినుంచి వామపక్ష భావాలకు ఆకర్షితుడై కమ్యూనిస్టు సాహిత్యం చదివారని, 1940 సంవత్సరంలో కొత్తగూడెం సింగరేణి కాలరీస్ కంపెనీ మెయిన్ వర్క్ షాపులో ఉద్యోగం లో చేరిన సమయంలో బొగ్గు గని కార్మికుల శ్రమ దోపిడీని చూసి చలించిపోయారని, ఆనాటి కార్మిక సంఘ నాయకులైన దేవూరి శేషగిరిరావు,మక్దుం మోహినోద్దీన్, రాజా బహదూర్ గౌర్,కె.ఎల్ మహేంద్ర ల సన్నిహితం తో 1942 మే 1 న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపకులలో ఒకరిగా నిలిచారన్నారు . దాదాపు 44 సంవత్సరాలు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)కి ప్రధాన కార్యదర్శి గా ఉండి యూనియన్ కొమురయ్య గా కార్మికులచే పిలవబడ్డాడని బొగ్గు గనుల్లో ప్రైవేటీకరణ,కాంట్రాకికరణ కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారన్నారు .భారత దేశంలో బొగ్గు పరిశ్రమ జాతీయకరణ చెందిన తరువాత 1974 లో మొట్టమొదటి జాతీయ బొగ్గు వేతన కమిటీ శాశ్వత సభ్యునిగా ఎన్నికైన తరువాత కార్మికులకు ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు,బోనస్, కోల్ ఇండియా లోని కార్మికుల కంటే అదనంగా సింగరేణి కార్మికులకు ఒక ఇంక్రిమెంట్ ఎక్కువగా రఘునాథ్ రెడ్డి అవార్డ్ ద్వారా ఇప్పించిన ఘనత కొమరయ్యకే దక్కుతుందన్నారు 1976 లో ఎమర్జెన్సీ డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగం ఇప్పించారని, 1981లో ఉద్యోగ విరమణకు రెండు సంవత్సరాలకు ముందే రాజీనామా చేస్తే వారసత్వ ఉద్యోగాలు ఇప్పించారని, బొగ్గు రంగంకు సంబంధించిన కార్మికులకు రేగే కమిటీ,మజుందార్ కమిటీలలో సభ్యునిగా ఉండి కార్మికులకు హక్కులు కల్పించారన్నారు . సింగరేణి కార్మికులకు సమ్మె చేయించి వృత్తి పన్ను రద్దు చేయించాడు. 1990 ప్రాంతంలో దాదాపు 1800 మంది కాంట్రాక్టు కార్మికులకు పర్మెంట్ చేయించాడని, కార్మికుడు మరణిస్తే అతని క్వాటర్ వారసునికి అలాట్ చేయించాడని, 1992 లో సింగరేణి నష్టాలు వస్తున్నాయని ఖాయిలా కంపెనీగా మూసివేసి దిశలో కార్మికులను చైతన్యపరిచి అధిక ఉత్పత్తి తెప్పించి సంస్థ ఉంటేనే కార్మికులకు హక్కులు ,సౌకర్యాలు ఉంటాయని ప్రభోదించి సంస్థను కాపాడిన మహనీయుడన్నారు . సింగరేణి కార్మికులకు కాకుండా సిమెంట్, విద్యుత్, కాగితం,రవాణా, ఉక్కు రంగాలలో యూనియన్ స్థాపించి వారి హక్కులు, మెరుగైన వేతనాలకు పోరాడినారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐటీయూసీ ఉపాధ్యక్షునిగా, ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గా పని చేశారు.ఆనారోగ్యంతో ఉండి కూడా 1996లో సింగరేణి కార్మికుల నిరాహారదీక్షకు సిద్ధపరిచి ఇంటికి వచ్చి 1996 సెప్టెంబర్5 న రాత్రి తుది శ్వాస వదిలినారని, ఆయన మరణించి 29 సంవత్సరాలు గడిచినను సింగరేణి కార్మికుల గుండెల్లో పెన్షన్ ప్రదాత గా నిలిచిన మహనీయుడు మనుబోతుల కొమరయ్య ను సింగరేణి ఉన్నంతకాలం కార్మిక లోకం ఆయన సేవలు మరువదన్నారు .ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు .

# చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మంచిర్యాల/చెన్నూర్ ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చెన్నూరు మండల పరిసర ప్రాంత ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు చెన్నూర్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ జాతి తిరుపతి నేతృత్వంలో శుక్రవారం ఘన సన్మానం చేశారు ఉత్తమ ఉపాధ్యాయులు ఏ .స్వర్ణలత , సి ఎచ్ .శారద , ఎన్ .సునీత, ఎస్ డి .నజీబ్ అలీ లను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ జాడి తిరుపతి మాట్లాడుతూ, ఉపాధ్యాయులను సన్మానించుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని , రేపటి తరానికి జ్ఞానవంతులను తయారు చేసే శక్తి ఒక గురువులోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కార్యదర్శి లయన్ సౌడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ బెల్లంపల్లి నాగరాజాగౌడ్, లయన్ కుంభం మల్లికార్జున్ రెడ్డి, లయన్ కప్స్ ప్రతాప్ సింగ్, లయన్ బుద్ధారపు ప్రకాష్ బాబు, కే .సత్యనారాయణ,జడ్ పి ఎచ్ ఎచ్ ఎం. కిష్టంపేట, ఉపాధ్యాయులు జోడు మధు, బండారి సంతోష్, బండారి సతీష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .



# గణనాధుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే



మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

గణనాధుడి పూజ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శుక్రవారం పాల్గొన్నారు .మంచిర్యాల జిల్లా కేంద్రం, హైటెక్ సిటీ లోని హరిహర దేవాలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా గణనాధుడి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు . ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు .

## బెస్తవాడకు చెందినకు నిరుపేద ఒంటరి మహిళ కేతమ్మకు నిత్యావసర సరుకు పంపిణీ చేసినసిర్పూర్(టి) వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి న్యూస్:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బెస్త వాడకు చెందిన నిరుపేద ఒంటరి మహిళ కేతమ్మకు నిత్యవసర సరుకులు పంపిణీ. మండల కేంద్రం లోని బెస్తవాలకు చెందిన నిరుపేద ఒంటరి మహిళ కేతమ్మ కు ఎవరు లేని దిన గాద దుర్భరస్థితిలో అక్కడ ఇక్కడ తింటూ జీవిస్తున్న సందర్భంలో మేము అండ గా ఉంటామని ఈరోజు సిర్పూర్(టి)వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అబ్దుల్ రఫీక్, రిజ్వాన్ ఉల్లాఖాన్,రాజ శేఖర్,ఇలియాజ్ అహ్మద్, సిద్ధు,కబీర్ అహ్మద్,వైస్ హుస్సేన్,షాహిద్,ఆమెర్ లు కేతమ్మ పరిస్థితిని తెలు సుకొని వారికి సిర్ పూర్ (టి)వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో ఒక నెలకు సరిప డా బియ్యం బస్తా తో పాటు నూనె,పప్పులు వివిధ నిత్యవసర సరుకు లు అందించడం జరిగింది. అనంతరం సొసైటీ సభ్య లు అబ్దుల్ రఫీఖ్, సిద్దు మాట్లాడుతూ! ఈ కార్యక్రమంలో రఫీఖ్,సిద్దు షాహిద్,రిజ్వాన్ ఉల్లా ఖాన్,ఆమెర్,వైజ్,కబీర్, ఇల్యాజ్ అహ్మద్,ఎర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుమతులు ప్రధానం

కాసిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి శ్రీ సరస్వతి యూత్ గణేష్ మండలి వద్ద మాజీ వార్డు సభ్యురాలు ఏల్పుల గంగ బుచ్చయ్య ఆధ్వర్యంలో ఆటల పోటీల కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం గంగ బుచ్చయ్య మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆటల్లో గెలుపోటములు సహజమని అన్నారు. నేటితరం పిల్లలు మొబైల్ ఫోన్లకు అడిక్ట్ అవకుండా బయట ఆటలు ఆడాలని సూచించారు. ఆటలు ఆడడం వల్ల శారీరకంగా, మానసికంగా ఉల్లాసాంగా, ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. యువత చెడు అలవాట్లకు అలవాటు కాకుండా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సరస్వతి గణేష్ మండలి వారు భక్తిశ్రద్ధలతో గణేశు డిని పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఆదివాసీలకు అండగా ...పి.ఎస్ ఆర్

## దశాబ్దాల కల నెరవేర్చిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

## ప్రభుత్వం ద్వారా 25 కోట్ల రూపాయల అంచనా విలువతో రహదారి పనుల నిర్మాణం నిదుల మంజూరు



మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

ఆదివాసీలకు పి.ఎస్ ఆర్ గా ప్రేమతో పిల్చుకునే ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అండగా నిలిచారు . దశాబ్దాల తమ కలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నెరవేర్చడం తో గుండాల, మరియు ఉట్ల గ్రామ ఆదివాసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు . అలాగే మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు . ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం గుండాల గ్రామానికి ఇప్పటి వరకు రహదారి లేదు. పేరుకే జిల్లా మండలం పేరు కానీ, నిత్యం వారు మంచిర్యాల నియోజకవర్గం లోని దండేపల్లి, మ్యాదరిపేట, లక్షెట్టి పేట, మంచిర్యాల ప్రాంతాలకు వైద్యం కోసం అలాగే నిత్యావసర సరుకులు,ఎరువులు,విత్తనాల కోసం కాలి నడకన లేదా ఎడ్ల బండ్ల ద్వారా మాత్రమే నేటి వరకు కూడా వస్తున్నారు. వైద్యం కోసం చిన్న పిల్లలని,రోగులను, గర్భిణీలను మంచం పై మోసుకు వ్వచ్చిన సందర్భాలు ఎన్నో సార్లు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వీరికి రహదారి నిర్మాణం చేపట్టక పోయారు. ఈ విషయం పై అక్కడ ఉన్న గుండాల గ్రామ ఆదివాసీల జీవన,ఆర్థిక ,సంప్రదాయ,రవాణా, వ్యవస్థ ల పై పూర్తి అవగాహన ఉన్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చలించి ప్రత్యేక చొరవ చూపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికారుల దృష్టికి తీసుకకెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 25 కోట్ల రూపాయల అంచనా విలువతో రహదారి పనుల నిర్మాణం కోసం మంజూరు చేయించారు. దాంతో తమ సమస్యలు తొలగి పోతుండటం తో ఆదివాసీలు,ప్రజలు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కృషికి ధన్యవాదాలు తెలిపారు .

# విఘ్నాధిపతికి ఘన వీడ్కోలు

## ..నవరాత్రులు విశేష పూజలందుకొని గంగమ్మ ఒడిలోకి

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి



విఘ్నాధిపతి గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ వినాయక నిమజ్జన శోభాయాత్రను సంతోషాలతో కొనసాగింది మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లో నవరాత్రులు పూజలు అందుకొని శుక్రవారం శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకుని తరలించే ప్రత్యేకవాహనాలను పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి గణనాథులకు భాజా భజంత్రీల మధ్య భజన కార్యక్రమాలతో మహిళల ఏకరూప దుస్తులతో ఆటపాటలు కోలాటాలతో శ్రీపతి నగర్ వీధుల మీదుగా నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులకు చివరిసారిగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. చివరిసారిగా గణనాథులకు వీడ్కోలు పలుకుతూ వెళ్లి రావయ్య బొజ్జ గణపయ్య అంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గణేష్ లకు నిమజ్జనం చేశారు. అక్కడక్కడ గణేష్ మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మందమర్రి సి ఐ శశిధర్ రెడ్డి ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కాసిపేట, సెప్టెంబర్ 5 :(ప్రజా జ్యోతి)

కాసిపేట మండలంలోని దేవాపూర్ డీఏవీ పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా లయన్స్ క్లబ్ మైక్రో క్యాబినెట్ పీఎస్టీ ఫోరం చైర్ పర్సన్ గొంది వెంకటరమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి హాజరై సన్మానాన్ని స్వీకరించి అనంతరం మాట్లాడారు. ఎటువంటి బేదాలు లేకుండా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. విద్యార్థులు మంచి మార్గంలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎల్లవేళలా ఉండిపోతుందన్నారు. ఉపాధ్యాయుల మంచి సేవలతో విద్యార్థులు మంచి మార్గంలో నడుస్తారన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరారంటే అది కేవలం ఉపాధ్యాయుల కృషితోనేనని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసకుంటూ ప్రోత్సహిస్తూ సన్మానించడం పట్ల లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. అనంతరం లయన్స్ క్లబ్ మైక్రో క్యాబినెట్ పీఎస్టీ ఫోరం చైర్ పర్సన్ గొంది వెంకటరమణ మాట్లాడారు. సమాజాన్ని తీర్చి దిద్దడంలో, సమాజంలో క్రమ శిక్షణ నేర్పించి ఎలా ఉండాలో నేర్పించేది ఉపాధ్యాయులేనన్నారు. వారిని ఎన్నటికీ మర్చిపోలేమని, వారిని తమ వంతుగా ప్రోత్సహించాలనే నేపధ్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది సన్మానం చేయడం జరుగుతుందన్నారు. టీచర్ వ్యవస్థ లేకుంటే అసలు ఏ వ్యవస్థ లేదన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ కు సేవలు అందించిన కాసిపేట మండల జర్నలిస్టులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో డీఏవీ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, లయన్స్ క్లబ్ పీఎస్టీ ఫోరం చైర్ పర్సన్ గొంది వెంకటరమణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మడావి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఊటూరి సాయి కుమార్, కోశాధికారి నిఖిల్ రెడ్డి, ప్రసాద్, నామసాని రాజు, మాజీ సర్పంచ్ మడావి విజయ లక్ష్మీ, కుష్బూ దేవి, సునీతా దేవి, డీఏవీ స్కూల్ ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమ బోర్డు ప్రైవేట్ సంస్థకు అప్పజెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

**రాష్ట్ర.ప్రభుత్వం.భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణ బీమా 10 లక్షలకు పెంచడాన్నీ ఆహ్వానిస్తున్నాం**

**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్**

**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు భవన నిర్మాణ కార్మికుడికి ప్రమాదవశాత్తు మరణిస్తే ఆరు లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడాన్నీ తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (హెచ్74) (టియు సిఐ అనుబంధం) ఆహ్వానిస్తున్నదని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియు సిఐ) మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ తెలిపారు . మంచిర్యాల లోని ముఖరం చౌరస్తా., కాలేజీ రోడ్డు అడ్డ కార్మికుల తో సామావేశం లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి ఆరు లక్షల నుంచి పది లక్షల రూపాయలు ప్రమాద మరణానికి ఇవ్వాలని అనేక పోరాటాలు, అన్ని సంఘాల ఆధ్వర్యంలో కొనసాగించారు.యూనియన్ నాయకత్వం లో అనేక పోరాటాలు చేశామన్నారు .ఈ మేరకు బోర్డు 10 లక్షల పెంచడానికి స్వాగతిస్తున్నామని, అదే సందర్భంలో సహజమరణానికి 1 లక్షా 30 వేల నుంచి 5 లక్షలకు పెంచాలన్న డిమాండ్ ను పరిగణన లోకి తీసుకోలేదన్నారు . రైతు మరణిస్తే బీమా ఎలాగైతే ఐదు లక్షలు ఇస్తారో,నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులకు కూడా సహజ మరణానికి ఐదు లక్షల ఇవ్వాలని అనడం సహజమైన విషయమని, అయినా ప్రభుత్వము, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రెండు కూడా వీటిని పరిగణలోకి తీసుకోకుండా కేవలం రెండు లక్షలకు పెంచడాన్నీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని, ఐదు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . తెలంగాణ సంక్షేమ బోర్డు ఈ క్లెయిమ్స్ లను "లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ " అనే ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, సంస్థకు పని ఒత్తిడి ఉన్న నేపథ్యంలో, సులభతరమైన సేవల కోసం ప్రైవేట్ సంస్థ ఇచ్చామని చెప్పడం సబబు కాదని, సంస్థలో ఉద్యోగస్తుల్ని నియమించుకోవాలని కోరుతున్నామన్నారు . ఆ పేరు మీద ప్రైవేట్ సంస్థకు అప్పగించామని చెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామనీ రెగ్యులర్ ఉద్యోగస్తుల నియమించుకోవడం ద్వారా కార్మిక శాఖ ఆధ్వర్యంలోనే పరిష్కరించాలని, ఇలా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అనేటటువంటి ప్రక్రియ ఇది మొత్తంగా, క్రమక్రమంగా తెలంగాణ సంక్షేమ బోర్డుని లేకుండా చేసేటటువంటి ప్రక్రియ గా మారే ప్రమాదం ఉందని, ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాల విషయంలో సంక్షేమ బోర్డు, ప్రభుత్వము ఏమాత్రం ఆలోచించలేదని, ధరలు పెరిగిన నేపథ్యంలో డెలివరీ గిఫ్ట్ గా ఇచ్చే 30 వేల రూపాయలని లక్ష రూపాయలకు పెంచాలనీ , వివాహ కానుకగా ఇచ్చే 30 వేల రూపాయలను లక్ష రూపాయలు ఇవ్వాలనని వీటికంటే ముఖ్యమైన మరో విషయము 60 సంవత్సరాల నుండిన ప్రతి భవన నిర్మాణ కార్మికులకి 9 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని , పెన్షన్ అనేది కనీస హక్కు. భవన నిర్మాణ కార్మికుడు చలిలో, ఎండలో, వానలో తడుస్తూ పనులు చేసిన నేపథ్యంలో తన శరీరం 60 సంవత్సరాల తర్వాత పనిచేసుకోవడానికి అవకాశం కల్పించదని అందుకనే పెన్షన్ ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమాల్లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం .ప్రభాకర్ జాడి దేవరాజ్ తెలంగాణ ప్రగతిశీల భావన ఇతర నిర్మాణ కార్మిక సంఘం. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుట్టాల మల్లేష్, సిహెచ్ మల్లేష్ లు, ప్రగతిశీల భవన నిర్మాణ.అడ్డా కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదగని రాములు, చదువుల దేవయ్య, సూరం సూరయ్య, శారదా, లక్ష్మి, ముంజంపల్లి సది, వి . సందీప్ ముఖరం. చౌరస్తా.అడ్డ, కాలేజీ రోడ్డు అడ్డ కార్మికులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా టీఎన్జీవోస్ వినాయక శోభాయాత్ర





**మంచిర్యాల ,5,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల కలెక్టరేట్ ప్రాంతంలో టీఎన్జీవోస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం నిమజ్జనోత్సవాము మంగళ హారతులు బాగా భజంత్రీలతో శుక్రవారం కన్నుల పండుగ సాగింది. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి.. కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండేటి యోగేశ్వర్ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి వినాయక శోభ యాత్రను ప్రారంభించారు. అనంతరం దాతలకు విశిష్ట సేవలు అందించిన కమిటీ బాధ్యులకు అభినందన సన్మానం చేశారు. కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లల కేరింతలు కొడుతూ గణపతి బప్పా మోరియా అంటూ ఎన్జీవోస్ కాలనీ వీధిలో తిరుగుతూ నృత్యాలు చేస్తూ శోభయాత్ర సాగింది. అనంతరం ఇందారం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అశోక్, ఏ వో . హనుమంతరావు, కమిటీ ముఖ్య బాధ్యులు పొన్నమల్లయ్య, సైదం మొండయ్య, హబీబ్ హుస్సేన్, శ్రీపతి బాబు రావు, నాగేశ్వర్, రామ్మోహన్. మహిళలు అరుణ, సప్న, స్వప్న, స్వర్ణలు భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కుక్కల బెడదను అరికట్టాలి

## చిన్నారి హర్షిత ను తీవ్రంగా గాయపరిచిన వీధి కుక్కలు

**కాసిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండల కేంద్రం ముత్యంపల్లి లోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో శుక్రవారం వీధి కుక్కల దాడిలో చిన్నారి కి తీవ్రగాయాలయ్యాయి. మోడల్ స్కూల్ హాస్టల్ ఆవరణలో చిన్నారి చొప్పరి అక్షిత ఒకటవ తరగతి విద్యార్థిని. తన తల్లితో స్కూల్ ఆవరణలో ఉండగా ఒక్కసారిగా అక్కడికి వచ్చిన కుక్కల మంద చిన్నారిపై దాడి చేశాయి.తల భాగం, శరీరంపై కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. దీంతో కుక్కలు దాడిని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై కుక్కలను తరమేసి చిన్నారిని కాపాడారు. దాడిలో గాయపడ్డ చిన్నారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించి జిల్లా కేంద్రంలో నీ ఆసుపత్రికి తరలించారు తల భాగంలో గాయాలు తీవ్రంగా ఉండడంతో సర్జరీ చేయాలని



వైద్యులు సూచించినట్లు కుటుంబీకులు తెలిపారు. ముత్యంపల్లిలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, కుక్కలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు

# సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన భోజ్యా నాయక్

**జన్నారం,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి)**



జన్నారం డివిజన్ అల్లీనగర్ నార్త్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిసున్న భూక్య భోజ్యనాయక్ ను ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా పదోన్నతి పొందాడు.ఈ మేరకు అటవీశాఖ సీసీఎఫ్ శుక్రవారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు.గత 18 నెలల నుండి అల్లీనగర్ నార్త్ బీట్ అధికారిగా విధులు నిర్వర్తిసున్న భోజ్యా నాయక్ చింతగూడ సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి పొందాడు.ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు



**జైపూర్: సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం శుక్రవారం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు, జైపూర్ మండలంలోని ఇందారం లో ఉన్న గోదావరి నది వద్ద పంచాయతీ రాజ్ శాఖ, పోలీస్ శాఖ,వైద్య శాఖ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా అనేక సౌకర్యాలు కల్పించారు.వివిధ ప్రాంతాల నుండి గణేష్ విగ్రహాల నిమర్జనం కొరకు వస్తున్న వాహనాలకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేశారు. వైద్య సేవల కోసం కుందారం డాక్టర్ శ్రావ్య, వైద్య సిబ్బంది 108 వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు.ఈ డిఎం హెచ్ఓ డాక్టర్ అనిత,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,ఎంపిడిఓ జి. సత్యనారాయణ,సిఐ శ్రీరాంపూర్ వేణు,జైపూర్ ఎస్ఐ శ్రీధర్,జైపూర్ ఎంపీఓ శ్రీపతి బాపు రావు, పంచాయతీ కార్యదర్శులు, సుమన్,సత్యనారాయణ, శ్రీనివాస్, సాయి కిరణ్,పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు పద్మ, భాగ్య, లక్ష్మి, సుజాత, ఆర్ బి ఎస్ కే సిబ్బంది,వైద్య సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎస్ ఐ దుర్గం. మహేందర్.

**వాంకిడి,సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి )**

వాంకిడి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాంకిడి ఎస్ఐ దుర్గం మహేందర్ సూచించారు, అపరిచితుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేస్తే మీ ఫోన్ లోని వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు, ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కాల్ చేయాలని, లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు, గ్రామాలలో ఏదైనా ప్రమాదం జరిగితే 100 కు కాల్ చేయాలని సూచించారు.



# ఎమ్మెల్సీ ని కలిసిన కాగజ్ నగర్ మున్సిపల్ కార్మికులు



**కాగజ్ నగర్, టౌన్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

కాగజ్ నగర్ మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు వారి జీతాలు 3 నెలల నుండి పెండింగ్ లో ఉన్నాయి అని తమ జీవనం కష్టతరం అవుతున్నాయని వాపోయారు. గతం లో పెండింగ్ లో ఉన్న తమ జీతా లు మీ వల్లే వచ్చాయి అని ఈసారి కూడా జీతాలు మంజూరు చేయించాలని ఎమ్మెల్సీ దండే విఠల్ కి మున్సిపల్ కార్మికులు విజ్ఞప్తి చెయ్యగా ఎమ్మెల్సీ దండే విఠల్ సానుకూలంగా స్పందించి త్వరలోనే జీతాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలియజేశారు.

## జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతం

## భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం



**కాగజ్ నగర్ టౌన్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ):**

కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నివాసంలో ఈరోజు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ లను ఐదు శాతం మరియు 18 శాతానికి తగ్గించడంతో నిత్యవసర సరుకుల ధరలు తగ్గుతాయని, అలాగే ఆర్థిక సంస్కరణలకు వెసులుబాటు కల్పించినట్లు అవుతుందని తెలిపారు. కార్లు మొదలుకొని రిఫ్రిజిరేటర్ , టీవీల ధరలు కూడా తగ్గుతాయని, వివిధ ఉత్పత్తులపై జీఎస్టీ పన్ను శాతాన్ని తగ్గించడంతో ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చినట్టు అవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దార్శనికత వలన భారత్ ఎటువంటి సవాళ్లైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, బాల్క శ్యామ్, అరుణ్ లోయ, పిర్సింగుల తిరుపతి, సంతోష్ ఠాకూర్, సదానందం, కోట వేణు, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### జైపూర్ పాత్రికేయులను సన్మానించిన:అంజనీ పుత్ర సంస్థ

జైపూర్: సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)



అంజనిపుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జైపూర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు, మంచిర్యాల జిల్లా కేంద్రం లోని వంద ఫీట్ల రోడ్డు లో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని జైపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోదారి కరుణాకర్, ఉపాధ్యక్షులు కటుకూరి తిరుపతి. మోతే సాయిబాబా, రామగిరి రాము, సందర్శించగా వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మేన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో ఆంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తిమీర్ జెండా కూడా గ్రామ సమస్య పై ఎమ్మె ల్సీ దండేవిట్టల్ కు ఎమ్మెల్యే హరీష్ బాబు కు వివరించిన కొత్తిమీర్ జెండా గూడ నివాసి ఇగురపు ఇంద్రసేన్సానుకూలంగా స్పందిం చిన ఎమ్మెల్సీ ,తక్షణమే స్పందించి ఎమ్మెల్యే దహేగాం ఏఈ చరవాణి ద్వారా మాట్లాడి సమ స్యను పరిష్కరించాలని తెలిపారు

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి న్యూస్:**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని దహేగాం మండలం కొత్తిమీర్ జెండా గూడక గ్రామానికి చెందిన ఇగురపు ఇంద్ర సేన్ తమ గ్రామమైన కొత్తిమీర్ జెండా గూడ గ్రామ పరిస్థితి అధ్వా నంగా ఉందని ఎన్ని ప్రభు త్వాలు మారినా కొత్తిమీర్ జెండా గూడ గ్రామ సమ స్యలు పరిష్కారం అవడం లేదనిఎలాంటి అభివృద్ధికి కూడా నోచుకో లేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ పాల కులు,అధికారులు పట్టిం చు కోవడంలేదని ఇప్పటి కైనా గ్రామ సమస్యలు పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈరోజు పత్రి కలో వచ్చిన వార్తలతో ఎమ్మెల్సీ దండే విట్టల్ మరి యు పాల్వాయి హరీష్ బాబు కలిసి వివరించారు. దండేవిట్టల్ సానుకూలంగా స్పందించి కొత్తిమీర్ జెండా గూడ గ్రామ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిర్పూర్ (టి) ఎమ్మెల్యేగా పాల్వాయి హరీష్ బాబు తక్షణమే స్పందించి దహేగాం మండల ఏఈకు చరవాణి ద్వారా మాట్లాడి కొత్తిమీర్ జెండాగూడ గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరడం తో సంతోషం వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా దహేగాం మండల కొత్తిమీర జెండా గుడా గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆనందంతో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కు,అదేవిధంగా ఎమ్మెల్సీ దండేవిట్టల్ కు మనస్ఫూ ర్తిగా కృతజ్ఞతలు తెలిపిన కొత్తిమీర జెండాగుడా గ్రామ నివాసి ఇగురపు ఇంద్రసేన్

## ఘనంగా కామ్రేడ్ మనుబోతుల కొమురయ్య 29 వ వర్ధంతి

**కాసిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**



పెన్షన్ సాధకుడు బొగ్గు గని కార్మికుల ప్రియ నేతఅమర జీవితం కామ్రేడ్ మనుబోతుల కొమురయ్య 29 వ వర్ధంతి సందర్భంగా శు క్రవారం కాసిపేట 2వ గని పై ఉద్యోగుల సమక్షంలో కామ్రేడ్ కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ ఈ సమాజంలో కొంతమంది నాయకులు కార్మికులకు జీవితాంతం పాటుపడిన వారిలో ప్రథమ స్థానం ఏఐటీయూసీ,కమ్యూనిస్టు నాయకులు మనుబోతుల కొమరయ్య కి దక్కుతుంది అని అన్నారు బొగ్గు గని కార్మికుల హక్కుల కోసమే కాకుండా నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా జరిగిన భూమి కోసం,భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. అని అన్నారు దాదాపు 44 సంవత్సరాలు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)కి ప్రధాన కార్యదర్శి గా ఉండి యూనియన్ కొమురయ్య గా కార్మికులచే పిలవబడ్డారు . అని బొగ్గు గనుల్లో ప్రైవేటీకరణ,కాంట్రాకికరణ కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి. భారత దేశంలో బొగ్గు పరిశ్రమ జాతీయకరణ చెందిన తరువాత 1974 లో మొట్టమొదటి జాతీయ బొగ్గు వేతన కమిటీ శాశ్వత సభ్యునిగా ఎన్నికై కార్మికులకు ఇంక్రిమెంట్లు, బోనస్, కోల్ ఇండియా లోని కార్మికుల కంటే అదనంగా సింగరేణి కార్మికులకు ఒక ఇంక్రిమెంట్ ఎక్కువగా రఘునాథ్ రెడ్డి అవార్డ్ ద్వారా ఇప్పించిన ఘనత కొమరయ్య కె దక్కుతుంది అని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కొండపెల్లి నరసయ్య సమావేశం అధ్యక్షులు, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణమాచారి, సాగర్, రత్నం రాయలింగు, అంజత్ ఖాన్, నర్సిరెడ్డి, నవీన్ కాసిపేట 1 వ గని పై మీనుగు లక్ష్మీనారాయణ అధ ఎస్ నాగేశ్వరరావు ,వి. రాజేందర్, పార్వతి సురేష్, జై రంజిత్ కుమార్, కె.సంతోష్, కోల కమలాకర్, ఐ సంపత్, దాసరి అనిల్, శంకర్ లైన్మెన్, రఘురాం. అటికేటి సందీప్ కుమార్, జాడి తిరుపతి, వెంబడి రమేష్, సజ్జన శ్యాంసుందర్,గంగారాం, పాల్గొన్నారు

## మూగ ప్రాణుల గోస వర్ణనాతీతందేవుడైనా చూడకుండా ఉండున్నాడా!

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):

ఈ దృశ్యాన్ని చూస్తుంటే కన్నీళ్లే వస్తాయి. వాటికి నోరు లేదు ఇంటిముందు కట్టేసి మేత పెడితే చావు వచ్చేదాకా ఆ ఇంటి యజమాని ప్రేమను మరువని ఆ మూగ ప్రాణులకు గోసలు తప్పడం లేదు. వాటి శరీరాన్ని కొందరు సొమ్ము చేసుకుంటూ ప్రాణాలతోనే ఉండగా వాటికి నరక సుధ వదా చేస్తున్నారు. అంబా అంబా అన్న వినకుండా కనికరం మానవత్వం లేకుండా గొంతు కోసి ముక్కలు ముక్కలుగా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా



కొందరు వాటిని చిందరవందరగా చేస్తున్నారు. దేవుడైన వాటిని ఎందుకు ఇలా పుట్టించడం అనేది ఒక్కోసారి అనిపిస్తుంది. ఇక వాటి కష్టాలు అంతాఇంతా కావు చెబితే మూరెడు చెప్పకపోతే బారెడు అన్నట్లుగా ఎంత చెప్పిన మిగిలే ఉంటుంది. పాలు పిసికిన వారే గొంతు కొస్తున్నారా..గొంతు కోసే వారికి వీటిని ఎవరు అమ్ముతున్నారా లేదా వారే పట్టుకెళ్ళి పోతున్నారా. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పశువులను అక్రమంగా తరలిస్తున్న మూడు బొలేరో వాహనాలను చింతలమానేపల్లి మండలం గూడెం వద్ద పోలీసులు పట్టుకున్నారు. తద్వారా కొందరు వాటిని వీడియో తీశారు. వాటి పరిస్థితి వర్ణనాతీతం మూగ ప్రాణుల ఉసురు ఊరికే పోదని జంతు ప్రేమికులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒక్కో బోలేరో వాహనంలో ఆవులు,లేగా దూడలు,ఎడ్లు వాటి కాళ్లు కట్టేసి,ఊపి రాడక కప్పి ఉంచడంతో కొన్ని మృతి,కొన్నింటివి కాళ్ళు విరిగి,మరి కొన్ని కొన ఊపిరితో కొట్టుకుంటూ.. విలవిలలాడుతున్నాయి. మూగ ప్రాణుల గోసలపై ప్రత్యేక కథనం మీ ప్రజాజ్యోతిలో త్వరలో.

## రోడ్డు లేక అవస్థలు ఎమ్మెల్యే స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని నిరసన

**కాసిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో దళిత వాడ అయిన 8 వ వార్డులో 10 సంవత్సరాలుగా రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వర్షం పడితే బురదమయం అయి కాలి నడక కు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తమ సమస్యను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి దళితవాడ లో సీసీ రోడ్డు వెయ్యాలని మాదిగ హక్కుల దండోరా సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా కాసిపేట మండల అధ్యక్షుడు అటుకపురం రమేష్. తాంద్ర పెద్ద నరసయ్య. కలువల మల్లేష్. రేణిగుంట మురళి. చొప్పదండి వెంకటేష్. సాయి. వంశి. సుదర్శన్ రాజేశ్వరి. నాగమ్మ. కనుక. భూలక్ష్మి పాల్గొన్నారు

